హైదరాబాద్ వార్త

రెండుగా ...జిహెచ్ఎంసి !

-హైదరాబాద్-సికింద్రాబాద్ కార్పొరేషన్లు ఏర్పాటుపై ఫోకస్
-అధ్యయనం చేస్తున్న అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా
-ఒక్కో కార్పొరేషన్‌లో 25 సర్కిళ్లు.. వంద డివిజన్‌లు ఉండే అవకాశం

హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త: పరిపాలనా సౌలభ్యం, అభివృద్ధి, భవిష్యత్ అవసరాల దృష్ట్యా హైదరాబాద్ మహా నగరాన్ని రెండుగా విభజించాలని సర్కారు భావిస్తున్నది. ముందుగా ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 27 మున్సిపాలిటీలను విలీనం చేసి జీహెచ్ఎంసీని విస్తరించాలని నిర్ణయించింది. దీంతో పాటు హెచ్ఎండీఏ పరిధిని రీజినల్ రింగ్ రోడ్డు వరకు పొడిగించాలని నిర్ణయం తీసుకున్నది. విలీన ప్రక్రియ పూర్తయ్యాక గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), గ్రేటర్ సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీఎస్ఎంసీ) గా విభజించాలనే అంశం తెరపైకి వచ్చింది. దీనికి సంబంధించిన అధ్యయన బాధ్యతలను అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఆస్కీ)కి అప్పగించినట్లు సమాచారం. జీహెచ్ఎంసీలో ప్రస్తుతం 150 డివిజన్లు ఉండగా.. 625 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. శివారు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను విలీనం చేశాక.. దీన్ని రెండు మహానగరాలుగా ఏర్పాటు చేసేందుకు కసరత్తు జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. జీహెచ్ఎంసీ చుట్టూ ఉన్న ఏడు మున్సిపల్ కార్పొరేషన్లు, కంటోన్మెంట్ బోర్డు ఏరియా పరిధి, అలాగే 20 మున్సిపాలిటీలు కలిపితే విస్తీర్ణం రెండు వేల చదరపు కిలోమీటర్లకు పెరగనుంది. ప్రస్తుతం 27 మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ముగిసింది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించినా.. వీటికి మాత్రం ఎన్నికల నిర్వహణ ఉండదని పురపాలక శాఖ అధికారులు చెబుతున్నారు. అంటే జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో పాటు విభజన తర్వాతనే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది.

అప్పుడు అలా...

2007లో మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ (ఎంసీహెచ్)లో శివారు మున్సిపాలిటీలను విలీనం చేసిన అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)గా ఏర్పాటు చేసింది. అయితే జీహెచ్ఎంసీ భౌగోళిక స్వరూపం ఎలా ఉండాలి? ఎన్ని వార్డులు ఉండాలి? ఎంత మంది ఉద్యోగులు ఉండాలి? అనే అంశాలపై అప్పటి ప్రభుత్వానికి ప్రసాదరావు కమిటీ అధ్యయనం చేసింది. జీహెచ్ఎంసీని 50 సర్కిళ్లు, 10 జోన్లుగా విభజించాలని నివేదిక అందజేసింది. కానీ జీహెచ్ఎంసీ ప్రస్తుతం 30 సర్కిళ్లు, ఆరు జోన్లుగా ఉంది. దీంతో ప్రసాదరావు కమిటీ చేసిన సిఫార్సులను సైతం పరిశీలించాలని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది.

25 సర్కిళ్లు...100 డివిజన్‌లు..

2016లో వార్డుల విభజన అశాస్త్రీయంగా జరిగిందనే విమర్శలు ఉన్నాయి. ఒక వార్డులో 40 వేల మంది ఓటర్లు ఉంటే.. మరో వార్డులో 90 వేల మంది ఓటర్లు ఉన్నారు. దీంతో గతంలో జరిగిన తప్పులను సరిచేయడంతో పాటు భవిష్యత్లో శాస్త్రీయబద్ధంగా, జనాభా, ఓటర్లను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా విభజన జరిగేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్టు తెలిసింది. ఏ ఒక్క పార్టీకి లబ్ధి చేకూరే విధంగా ఉండకూడదని, రాజకీయాలకతీతంగా కార్పొరేషన్ల విభజన చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారని పలువురు అధికారులు చెబుతున్నారు. దీంతో ఆస్కీ అధికారులు చేస్తున్న అధ్యయనాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని భావిస్తున్నారు. దానికనుగుణంగా జీహెచ్ఎంసీలో 27 మున్సిపాలిటీలను విలీనం చేశాక జీహెచ్ఎంసీ, జీఎస్ఎంసీగా రెండు మహానగరాలను ఏర్పాటు చేసేందుకు కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. జీహెచ్ఎంసీలో 100 డివిజన్‌లు 25 సర్కిళ్లు, ఐదు జోన్లు, సికింద్రాబాద్ కార్పొరేషన్ (జీఎస్ఎంసీ)లో 100 వార్డులు, 25 సర్కిళ్లు, 5 జోన్లతో ఏర్పాటు చేయాలనే అంశంపై చర్చలు జరుగుతున్నాయి.

సర్వం సిద్ధం

-నేటి నంచి ఇంటర్మీడియట్ పరీక్షలు
-జిల్లాలో 244 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
-పరీక్ష రాయనున్న 85,753 మంది ఫస్ట్ఇయర్
-93,465మంది సెకండ్ ఇయర్ విద్యార్థులు
-4ఫ్లయింగ్ స్క్వాడ్స్.. 10సిట్టింగ్ స్క్వాడ్స్ బృందాలు
-కేంద్రాలవద్ద 144 సెక్షన్ అమలు

హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త: నగరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు యంత్రాంగం సర్వం సిద్ధమైంది. బుధవారం నుంచి ఈనెల 25వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో అధికారులు పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం 244 కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తుండగా ఫస్ట్ఇయర్ విద్యార్థులు 85, 753 మంది, సెకండ్ ఇయర్ విద్యార్థులు 93, 465 మంది మొత్తంగా 1,79,218 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షణ నిర్వహించనున్నారు. విద్యార్థులు ఉదయం 8గంటల వరకే కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే విద్యార్థులు సమయానుకూలంగా పరీక్షా కేంద్రాలకు ఆర్టీసీ బస్సులు నడుస్తాయని వాటిని వినియోగించుకోవాలని సూచిస్తునాననరు. అలాగే పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరా, త్రాగునీరు శానిటేషన్ సౌకర్యాలు అన్ని పరీక్ష కేంద్రాలలో వైద్య సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారు. అంతే కాకుండా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అలాగే సెంటర్లలోకి చీఫ్ సూపర్డెంట్ కి తప్ప మిగతా వారికి మొబైల్ ఫోన్ అనుమతి లేదని అధికారులు పేర్కొంటున్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పరీక్షా కేంద్రాల ఉన్న ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని సూచించారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లోకి సంబంధిత అధికారిచే జారీ చేయబడిన ఐడి కార్డులు ఉంటేనే తప్ప ఇతరులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని ఉన్నతాధికారులు సూచించారు. అలాగే మాల్ ప్రాక్టీస్ అరికట్టడానికి 4ఫ్లయింగ్ స్కాడ్, 10సిట్టింగ్ స్వాడ్స్ బృందాలను ఏర్పాట చేయడం జరిగిదని అధికారులు తెలిపారు.

ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇండ్లను కూల్చేస్తారా?

-నిజాంపేట్ లో ఉద్రిక్తత..
-ఇందిరమ్మ పేజ్ 2 లో రోడ్డుపై వెలిసిన ఇళ్లు కూల్చివేత..
-పేదల బతుకులపై హైడ్రా పగబట్టింది బాధితుల ఆందోళన..

ఆక్రమణలు కూల్చివేస్తున్న కూల్చివేతలపై ఆందోళన చేస్తున్న ఇందిరమ్మ కాలనీ వాసులు

నిజాంపేట్, మార్చి 4, ప్రభాతవార్త

నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీలో మంగళవారం హైడ్రా కూల్చివేతలు ఉద్రిక్త వాతావరణంకు దారి తీసింది. నిజాంపేట్ కార్పొరేషన్‌లోని ఇందిరమ్మ కాలనీ పేజ్ 2లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఎక్సటెన్షన్ చేస్తూ రోడ్లపై అక్రమంగా దుఖానాలు, ఇళ్లు ఏర్పాటు చేసుకున్నారు. అయితే ఇందిరమ్మ కాలనీ పక్కనే ఉన్న బాలాజీహిల్స్ కాలనీ వాసులు తమ కాలనీకీ వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నామని ఇందిరమ్మ ఇళ్లలో నిర్మించిన అక్రమ నిర్మాణాలు తొలగించాలని హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుల మేరకు మంగళవారం హైడ్రా బృందం పోలీస్ బందోబస్తు మధ్య ఇందిరమ్మ కాలనీలో అక్రమంగా వెలసిన పలు అక్రమ షెడ్స్, నిర్మాణాలు తొలగించారు. అక్రమ నిర్మాణాలు తొలగిస్తున్న సమయంలో స్థానికులు హైడ్రా అధికారులు, పోలీస్‌లతో వాగ్వివాదానికి దిగారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పేదల ఇళ్లను ఎలా కూల్చుతున్నారని, మేమంటే అందరికి అలుసే అంటూ విలపించారు. బాలాజీ హిల్స్ వల్లే మా ఇళ్లను కూల్చుతున్నారని ఆ కాలనీకీ మా ఇళ్లనుండి దారి ఇవ్వబోమని దారిని బ్లాక్ చేసి రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. నిరసన కారుల నుండి ఇబ్బందులు రాకుండా స్థానిక బాచుపల్లి ఎస్ హెచ్ ఓ ఉపేందర్ ఆధ్వర్యంలో పోలీస్ పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

ఇందిరమ్మ పేర్లతో ఇచ్చిన ఇండ్లను మళ్లీ ఇందిరమ్మ రాజ్యంలో కూల్చుతారా ?

: ఇందిరమ్మ కాలని నివాసితురాలు దుర్గా

తాము గత పదిహేను సవంత్సరాలు నుండి ఇక్కడ ఇదిరమ్మ ఇంటిలో ఉంటున్నాం. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఇందిరమ్మ పేర్లతో కాలనీ నిర్మించి ఇళ్లను కేటాయించింది. మేమంతా నిరుపేదలం మాకు చిన్న పాటి వ్యాపారం కోసం ఇంటి ముందర షెడ్స్ వేసుకుంటే రోడ్డున కట్టారు అంటూ కూల్చివేయడం అన్యాయం. ఇందిరమ్మ సర్కార్ ఇచ్చిన ఇళ్లు మళ్లీ ఇందిరమ్మ రాజ్యంలో కూల్చడం బాధేస్తుంది.

ప్రస్తుతం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేదలను భయపెడుతుంది.

మంత్రి తనిఖీల్లో బయటపడ్డ వైద్యులు,సిబ్బంది నిర్లక్ష్యం

-నియమాలను అతిక్రమించిన వైద్యలకు షోకాజ్ నోటీసులు -వారిపై చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌కు ఆదేశాలు

ఓపి విభాగాన్ని పరిశీలిస్తున్న మంత్రి

సికింద్రాబాద్, మార్చి 4 ప్రభాతవార్త: వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ముఖ్యంగా అవుట్ పెషెంట్ విభాగంపై ప్రత్యేక శ్రద్దపెట్టారు. ఈమధ్య ఈ విభాగంపై ఫిర్యాదులు అందుతుండడంతో మంత్రి ప్రత్యేక శ్రద్దపెట్టినట్లు తెలుస్తోంది. సాధారణంగా ప్రతిరోజూ ఓపి విభాగం ఉదయం 9:30 నుండి 12:30 వరకే పనిచేస్తుంది. కౌంటర్‌లలో చిటీలు ఇవ్వడం 11:30 గంటలకే నిలిపివేస్తారు. మిగిలిన బయటి రోగులకు వైద్యులు పరిశీలించాక, వారు మందులు తీసుకోగానే ఒంటి గంటకు ఓపి విభాగం ఖాళీ అయిపోతుంది. మంగళవారం మధ్యాహ్నం 1:15 నిమిషాలకు గాంధీ ఆస్పత్రి బయటి రోగుల విభాగానికి వచ్చిన మంత్రి దామోదర, డాక్టర్లు కనిపించక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ ఎక్కడుంది అని ప్రశ్నించారు. అది అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఉంటుందని చెప్పినా అధికారుల మాటలు పట్టించుకోలేదు. అత్యవసరంగా తెప్పించుకొని పరిశీలించారు. ఐవిఎఫ్ కేంద్రం ఇన్చార్జి విషయమై ఆరా తీశారు. ఆపరేషన్ థియేటర్‌లో ఉన్నారని తెలుపడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. మంత్రి తనిఖీకి రావడం రావడంతోనే నేరుగా అవుట్ పేషెంట్ వార్డుకు వెళ్లి ఓపీలో ఉన్న పేషెంట్లతో మాట్లాడారు. వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. కొందరు రోగులు చెప్పిన మాటలు విని మంత్రి వైద్యులపై అసహనం వ్యక్తం చేశారు. డాక్టర్ల అటెండెన్స్ షీట్ తెప్పించుకుని పరిశీలించిన మంత్రిముందస్తు సమాచారం లేకుండా డ్యూటీకి గైర్హాజరైన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఓపీలో ఉండాల్సిన ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు అందుబాటులో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వారికిషోకాజ్ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని సూపరింటెండెంట్, డీఎంఈని ఆదేశించారు. ఓపీ, ఐపీ, ఎంసీహెచ్, ఐవీఎఫ్, ఓపీ డయాగ్నస్టిక్ సర్వీసెస్, స్కానింగ్ వార్డులను పరిశీలించిన మంత్రిఐవీఎఫ్ సేవల్లో జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత డాక్టర్లకు షోకాజ్ ఇవ్వాలని డీఎంఈకి ఆదేశించారు.గౌర్హాజరు, అభివృద్ధి పనులు నత్తనడకగా సాగుతున్నాయని, ఐవీఎఫ్ మొదలు పెట్టినప్పటికి అనుకున్న ఫలితాలు రావడం లేదేందుకని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూగాంధీ ఆస్పత్రి పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకుంటామన్నారు. ఎక్కడా కూడా రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యలు ఉండేవి. ఈమధ్యనే మెరుగుపడుతున్నాయని, అభివృద్ధి పట్ల ప్రత్యేకంగా తానే శ్రద్ద తీసుకుంటానన్నారు. డాక్టర్లు సక్రమంగా హాజరు కావడం లేదనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి వివరాలు సేకరించామని, డ్యూటీ సమయాల్లో ఎట్టి పరిస్థితిలో డ్యూటి చేసి తీరాల్సిందేనని, నిర్లక్ష్యంగా వ్యవహరించేవారిపట్ల ప్రభుత్వం ఎంతమాత్రం ఉపేక్షించదన్నారు. ఎలాంటి పరిస్థితిలోనైనా వైద్య సేవలకు ఎలాంటి అంతరాయాలు కలుగకూడదన్నారు. ఆస్పత్రికి హెచ్ఆర్, అడెండెన్స్, మందులు ఎంతో అవసరమైనవి, వైద్యులు, వైద్య సంబంధిత వ్యవహారాల్లో అక్రమాలు జరిగితే ఎంతమాత్రం సహించేది లేదన్నారు. అలాగే ఆస్పత్రులపై అవసరమైన మేరకు నిఘా ఉంటుందన్నారు.

ఎమ్మెల్సీ ఫలితాలతో బిజెపి నేతల సంబరాలు

ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో మిఠాయిలు తినిపించుకుంటున్న బిజెపి నేతలు లంకల దీపక్‌రెడ్డి, డాక్టర్ ఎన్.గౌతంరావు, జి.ఆనంద్‌గౌడ్ తదితరులు

హైదరాబాద్, మార్చి 4 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో బిజెపి నగర నేతలు మంగళవారం సంబరాలు చేసుకున్నారు. బిజెపి నగర కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ విజయం సాధించడం హర్షించదగ్గ విషయమన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జి.ఆనంద్ గౌడ్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు, కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్ నేతలు బిజెపి నేతలు ఎక్కాల నందు, ఎక్కాల కన్నా, గోవర్ధన్‌రెడ్డి, వినోద్ యాదవ్, రమేష్ యాదవ్, శ్యామ్ రాజ్ , నాగ భూషణ్ చారి, చిట్టి శ్రీధర్, క్షీర్‌సాగర్, యశ్వంత్, నంద కుమార్ పాల్గొన్నారు.

గ్రేటర్ అభివృద్ధికి నెలకు రూ.300 కోట్లు

-మేయర్ గద్వాల విజయలక్ష్మి

ఈస్ట్ మారేడ్‌పల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ విజయ లక్ష్మి,ఎంపీ ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే శ్రీగణేష్, కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట,మార్చి 4 ప్రభాతవార్త: గ్రేటర్ అభివృద్ధికి నెలకు 300 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని గ్రేటర్ మేయర్ గద్వాల విజయ లక్ష్మి తెలిపారు. మంగళవారం కంటోన్మెంట్ నియోజకవర్గం మోండా డివిజన్‌లోని ఈస్ట్ మారేడ్‌పల్లిలో రూ.58 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, పార్కు, నర్సరీల నిర్మాణం పనులను మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్,కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎస్. శ్రీగణేష్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా రెడ్డి, మోండా డివిజన్ కార్పోరేటర్, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యలతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గ్రేటర్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. నెలకు ప్రతిజోన్‌కు రూ.25 కోట్లు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనులకు గ్రేటర్ ఎమ్మెల్యేలు, కార్పోరేటర్లు పార్టీలకు అతీతంగా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆయా ప్రాంతాల్లో కొన సాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిర్రబోయిన సంతోష్ యాదవ్, రేపాల వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, ఆర్.డి.నాగేశ్, బాబురావ్, తాటి కాయల యేసు రత్నం, రౌతు రాజయ్య, అరవింద్, రసీద్, నర్సింగ్, నాగినేని సరిత, ఈస్ట్ మారేడ్‌పల్లి అసోసియేషన్ ప్రతినిధులు విక్రమ్, మహవీర్ జైన్, అడ్డగుట్ట నాయకులు పెండెం మనోహర్, మంద సురేశ్, బిజెపి నాయకులు పిట్ల నాగేశ్, చిన్నవీరయ్య, బానుక మల్లికార్జున్, బి.ఎన్. శ్రీనివాస్, బాలనర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

అప్జల్‌గంజ్ సెంట్రల్ లైబ్రరీ సందర్శించిన కలెక్టర్

-మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

లైబ్రరీలోని పుస్తకాలను పరిశీలిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త: అప్జల్ గంజ్ సెంట్రల్ లైబ్రరీని మంగళవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. ఆకస్మికంగా వెళ్ళి గ్రంథాలయములోని అన్ని విభాగాలను పరిశీలించారు. కేంద్ర గ్రంథాలయంలో రూ 5.5 కోట్ల వ్యయంతో చేపట్టిన మరమ్మత్తు పనులు త్వరితగతిన వర్షాకాలం రాకముందే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే లైబ్రరీలోని రిజిస్టర్ లను, టెక్ట్స్ బుక్స్ విభాగం, డిజిటల్ లైబ్రరీ, కంప్యూటర్స్, జిరాక్స్ మిషన్, పాఠ్యపుస్తకాల విభాగాలను పరిశీలించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు తెలుగులో ఉన్నాయా, గ్రంథాలయమునకు ఇంకా ఏమైనా పుస్తకాలు కావాలా అని చీఫ్ లైబ్రేరియన్ అడుగగా కేంద్ర గ్రంథాలయంలో వివిధ భాషలకు చెందిన 5లక్షల 31 వేల పుస్తకాలు ఉన్నాయని తెలిపారు. యూపీఎస్సీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే అభ్యర్థుల కోసం వారికి కావలసిన పుస్తకాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడి తగినన్ని పుస్తకాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయమునకు అత్యవసరంగా కావలసిన వాటి కోసం ప్రతిపాదనలు సమర్పించాలని గ్రంథాలయ అధికారులను కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కదిరవన్ పలని, గ్రంథాలయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీహరి శంకర్, హెచ్ఎండి డిఈ అభిలాష్, గ్రంథాలయ చీఫ్ లైబ్రరియన్, టిజివి రాణి, సీనియర్ లైబ్రేరియన్ కేసరి హనుమంతు, లైబ్రరియన్ అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట ఫ్లైఓవర్ వద్ద భారీ అగ్నిప్రమాదం

హైదరాబాద్, మార్చి 4 ప్రభాతవార్త

అంబర్‌పేటలో కొతనత ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర అగ్ని ప్రమాదం జరిగింది. ఫ్లైఓవర్ కింద రోడ్డు నిర్మాణ సామాగ్రి ఉంచిన రేకుల షెడ్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు అలుముకున్నాయి. స్థానికులు, ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఫ్లైఓవర్ సంబంధించిన వెల్డింగ్ పనులు చేస్తుండగా మంటలు చెలరేగాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఫ్లైఓవర్ సిబ్బంది నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారమని చెబుతున్నారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.కాగా, ఫిబ్రవరి 26న శివరాత్రి సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు. నాలుగేండ్ల కింద మొదలైన పనులు ఈ మధ్యే పూర్తయ్యాయి. రూ.445 కోట్లతో గోల్నాక నుంచి ఛేనంబర్ జంక్షన్ మీదుగా ముఖ్రం హోటల్ వరకు నాలుగు లైన్లతో ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించిన విషయం తెలిసిందే.

గ్యాస్ రీఫిలింగ్ చేస్తుండగా పేలిన సిలిండర్

హైదరాబాద్, మార్చి 4 ప్రభాతవార్త

కూకట్‌పల్లిలో గ్యాస్ సిలిండర్ పేలింది. మంగళవారం జరిగిన ఈ ఘటనలో ఒక వ్యక్తికీ తీవ్ర గాయాలయ్యాయి.కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాగ్ అమీర్‌లోని ఓ గ్యాస్ సర్వీస్ సెంటల్లో గ్యాస్ సిలిండర్ పేలడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. జయ భవానీ గోల్డెన్ ఇన్ఫోసిస్టమ్‌లో డొమిస్టిక్ సిలిండర్ నుంచి చిన్న సిలిండర్‌లోకి అక్రమంగా గ్యాస్ రీఫిలింగ్ చేస్తుండగా ఒక్కసారిగా భారీ శబ్దంతో గ్యాస్ సిలిండర్ పేలుడు సంభవించింది.ఈ ఘటనతో చుట్టు పక్కల ఉండేవారు భయభ్రాంతులకు గురయ్యారు. పేలుడు దాటికి షాపు మొత్తం ధ్వంసమైంది. ప్రస్తుతం క్షతగాడ్రుడిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపైన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నివాసాల వద్ద గ్యాస్ రీఫిల్లింగ్ చేయడం పట్ల స్థానిక ప్రజలు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా గ్యాస్ ఫిలింగ్ చేసే షాపులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు స్థానికులు.

పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వేపై కారులో మంటలు

హైదరాబాద్, మార్చి 4 ప్రభాతవార్త

అంబర్‌పేట ఫ్లై ఓవర్ వద్ద జరిగిన అగ్నిప్రమాద ఘటన మరువక ముందే.. మరో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వేపై మెహిదీపట్నం నుంచి ఆరాంఘర్ వైపు వెళ్తున్న ఓ కారులో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన కారు డ్రైవర్.. క్షణాల్లోనే కారులో నుంచి కిందకు దిగేశాడు. దీంతో డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు. పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 211 వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది.ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అగ్నిప్రమాదానికి గురైన కారు నంబర్ – ఏపీ 28 డీవీ 3696. డ్రైవర్ ప్రాణాలతో బయటపడడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

సుమన్ హౌజింగ్ కాలనీలో శాశ్వత మరమ్మతులకు చర్యలు : ఎమ్మెల్యే శ్రీగణేష్

సుమన్ హౌజింగ్ కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,మార్చి 4 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు,జిహెచ్ ఎంసి సరిహద్దుల్లో ఉన్న డ్రైనేజీ మురుగునీరు శాశ్వత మరమ్మత్తుల పరిష్కారానికి బోర్డు, జిహెచ్ఎంసి,జలమండలి అధికారులు కలిసి కో-ఆర్డినేషన్‌తో సమస్యను పరిష్కరించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లి ప్రధాన రోడ్డు మార్గంలోని సుమన్ హౌజింగ్ కాలనీ వద్ద కొన్ని నెలల నుంచి డ్రైనేజీ మురుగునీరు ఏరులై పారుతుంది. ఈ సమస్యను పరిష్కరించడంలో అటు కంటోన్మెంట్ బోర్డు,ఇటు జిహెచ్ఎంసి, జలమండలి అధికారులు శాశ్వత మరమ్మత్తులు చేపట్టకపో వడంతో సమస్య జఠిలంగా మారింది. ఈ సమస్యపై అధికారులు సంయుక్తంగా కలిసి మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోర్డు శానిటరీ సూప రిండెంట్ ఎం.దేవేందర్, జలమండలి డిజిఎం విద్యాసాగర్, కాంగ్రెస్ నేత చిర్రబోయిన సంతోష్ యాదవ్, సుమన్ కాలనీ అధ్యక్షుడు సిఎం ప్రకాశ్, మహేశ్, హరిబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె సన్నాహ సభ

జీడిమెట్ల, మార్చి 4, ప్రభాతవార్త

టీజీఎస్ఆర్‌టీసీ కార్మిక జేఏసీ జీడిమెట్ల డిపో ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన సమ్మె సన్నాహ సందర్భంగా సభలో పాల్గొన్న జేఏసీ నాయకులు వెంకన్న, మోలానా, కమలాకర గౌడ్, బాబు, గోవర్ధన్, అశోక్, హరిక్రిష్ణ, డానియల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2021 వేతన సవరణ చేయాలన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని, డ్రైవర్, కండక్టర్, నియామకాలు, కొత్త బస్సులు కొనుగోలు చేసి, ఆర్టీసీని బలోపేతం చేయాలని కోరారు.

నీటి సరఫరా,డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు చేయండి

జలమండలి ఎండి అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న గచ్చిబౌలి హౌసింగ్ సొసైటి ప్రతినిధులు

బేగంబజార్,మార్చి4 ప్రభాతవార్త: గచ్చిబౌలి టిఎన్‌జిఓ మంచువల్లి ఎయిడెడ్ కోపరేటివ్ హౌజింగ్ సొసైటిలో మంచినీటి సౌకర్యం,మురుగునీటి పైపులైన్ నిర్మాణ పనులను చేయించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్‌అశోక్‌రెడ్డిని కలిసి సొసైటి కార్యదర్శి,టిఎన్‌జిఓ కేంద్రసంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ,సొసైటి బోర్డు ఆఫ్ డైరెక్టర్ కస్తూరి వెంకటేశ్వర్లు,జనరల్‌మేనేజర్ ఖాదర్‌లు నేతృత్వంలో కలిసి సొసైటి ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి వినతి పత్రం అందచేశారు.సంఘం విజ్ఞప్తి మేరకు ఎండి అశోక్‌రెడ్డి వెంటనే స్పందించి టిఎన్‌జిఓ కాలని సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా నూతన డ్రైనేజీ పైపులైన్‌ల ఏర్పాటు చేయించడం జరుగుతుందన్నారు.అదే విధంగా నల్లా కనెక్షన్లు ద్వారా సరఫరా అవుతున్న నీటి ప్రెషర్ పెంపు కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పోలీసుల వేధింపులు ఆపించండి

-మాజీ ఎమ్మెల్యే మైనంపల్లికి ఇసుక లారీల యజమానులు వేడుకోలు

మైనంపల్లిని కలిసిన యజమానులు

అల్వాల్, మార్చి 4 ప్రభాతవార్త: ఎస్‌ఓటి పోలీసులు వేదింపులు నుంచి తమను రక్షించాలని కోరుతూ అల్వాల్ ఇసుక లారీల యజమానులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లిని కోరారు. ఇటీవల కొంత కాలంగా ఇసుక డంప్‌లుపై ఎస్‌ఓటి పోలీసులు దాడులు తీవ్రతరం చేశారు. లారీలలో ఇసుక అమ్మిన తరువాత మిగిలిన దానికి బహిరంగ ప్రదేశాలులో డంప్ చేస్తున్నారు. డంప్ చేసిన ఇసుకకు వేబిల్లులు చూపించమని అడుతున్నారని ఇది ఎలా సాధ్యమని యజమానులు ప్రశ్నిస్తున్నారు. కేసులు నమోదు చేయడంతో పాటుగా లారీలు సీజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా చిరు వ్యాపారులు పోలీసులు యాక్షన్ కారణంగా తీవ్రంగా నష్ట పోతున్నారు. పోలీసులు ఇసుక వ్యాపా రులు మధ్య వివాదం ఇలా ఉండగా ఇసుక ధరలు పెరిగి పోయి భవన నిర్మాణదారులు ఇబ్బందులు పడుతున్నారు. మంగళవా రం ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును కలిసిన వీరు గోడును వెల్లడించారు. ఇసుక వ్యాపారులు నష్ట పోకుండా తన వంతు సహాయం చేస్తానని మైనంపల్లి వారికి హామీ ఇచ్చారు.

అనీమియా ముక్త్ భారత్‌కు సిబ్బంది సహకరించాలి - డాక్టర్ యాకేందర్ రెడ్డి

సిబ్బందితో డాక్టర్ యాకేందర్ రెడ్డి

అల్వాల్, మార్చి 4 ప్రభాతవార్త: అనేమియా ముక్త్ భారత్ లక్ష్య సాధనలో వైద్య బృందాలు సహకరించాలని ఓల్డ్ అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు యాకేందర్ రెడ్డి సిబ్బందిని కోరారు. మంగళవారం ఆసుపత్రి ఆవరణలో వైద్యులు, ఆశావర్కర్లు ఇతర సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ధేశిత లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. చిన్న పిల్లలు నుంచి పెద్దలు వరకు రక్తహీనతతో బాధలు పడుతున్నారని చెప్పారు. పౌష్టికాహారం ఇతర ఆరోగ్య పరమైన జాగ్రత్తలకు సంబంధించి రోగులులో మరింత లోతుగా అవగాహన కల్పించాలని ఆయన కోరారు. అనారోగ్య సమస్యలు నుంచి ప్రజలను రక్షించేందుకు అకుంఠిత దీక్ష అవసరమని ఇందుకు ప్రభుత్వాలు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది రాణి, అరుణ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారు : సిపి సుధీర్ బాబు

నేరేడ్ మెట్, రాచకొండ కమిషనరేట్ మార్చి 4,ప్రభాతవార్త :

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నాగోల్ లోని పిబిఆర్ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ.... మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువ గా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. తమ జీవితంలో ఎన్నోరకాల వివక్షలను ఎదుర్కొంటూ, వారి ప్రతిభను ప్రదర్శించడంలో ఎదురైన అవరోధాలను అధిగమిస్తూ అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు. మన దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు మెరుగ్గా రాణిస్తున్నారని, లాయర్లుగా, పోలీసు అధికారులుగా, ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా, విద్యావేత్తలుగా, మరెన్నో ఇతర రంగాల్లో పని చేస్తూ తమ విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి అందిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని సూచించారు. రాచకొండ కమిషనరేట్ మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజిగిరి పద్మజ ఐపీఎస్, డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపిఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి రోడ్ సేఫ్టీ మనోహర్, డిసిపి ట్రాఫిక్ 1 మల్లారెడ్డి, డిసిపి ట్రాఫిక్ 2 శ్రీనివాసులు, డీసీపీ వుమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డీసీపీ సైబర్ క్రైమ్ నాగ లక్ష్మి చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి రాచకొండ కమిషనరేట్ మహిళా పోలీసు అధికారులు, పాల్గొన్నారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, మార్చి 4 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలోని బస్తీలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. మంగళవారం నియోజకవర్గం పరిధిలోని ఆయన జెమినీ కాలనీ, దయారా మార్కెట్, మనమ్మ గల్లి, సాగర్లాల్ హాస్పిటల్ రోడ్ తదితర ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జెమినీ కాలనీవాసులు కలిసిత నీటి సరఫరా జరుగుతుందని. రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, వీధి దీపాలు పనిచేయడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో పాటు దయారా మార్కెట్లో తొమ్మిది రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నామని. కాలుష్య సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించడానికి వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా మణెమ్మ గల్లీలో డ్రైనేజ్ పైప్ లైన్ పనులు ప్రారంభించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ ఎంసి డీఈలు సన్నీ, గీత, వాటర్ వర్క్స్ డీజిఎం మోహన్ రాజ్, జిఎం శివ సాయి, బిఆర్ఎస్ నాయకులు ముఠా జై సింహా, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొండ శ్రీధర్ రెడ్డి, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర ముదిరాజ్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, నేతలు దీన్ దయాల్ రెడ్డి, అరుణ్ కుమార్, డేవిడ్ రాజ్, బల్ల శ్రీనివాస్ రెడ్డి, కడప సురేందర్, నేత శ్రీనివాస్, మహమ్మద్ ఖదీర్, సురేందర్, ధర్మేందర్, సత్యనారాయణ బాబు, పూస గోరఖ్నాథ్ తదితరులు పాల్గొన్నారు

ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

పన్ను ఎగవేతదారులపై ప్రత్యేక దృష్టి సారించాలి

-డిప్యూటీ కమిషనర్ రవి కుమార్

అత్తాపూర్ మార్చి4,ప్రభాతవార్త :

పన్ను ఎగవేతదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిసి రవి కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సర్కిల్ కార్యాలంలో రెవెన్యూ విభాగం (టాక్స్ సెక్షన్) తొ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆస్థి పన్ను లక్ష్య సాధనకు, రాబోయే ఆర్థిక సంవత్సరాంతాన్ని దృష్టిలో ఉంచుకుని, పన్ను ఎగవేతదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలించినట్లు తెలిపారు.టాప్ డిఫాల్టర్‌లపై డిస్ట్రెస్ వారెంట్‌లు జారీ చేయాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు.నోటీసుల తర్వాత కూడా పన్ను చెల్లించక పోతే, డిస్ట్రెస్ నోటీసులు జారీ చేసి, ఆ తర్వాత ఆస్తులను స్వాధీనం చేసుకోవాల్సి వస్తుందని తెలియజేశారు.నివాస భవనాల పేరుతో అనుమతి తీసుకుని కమర్షియల్ పొంది, వాణిజ్య కార్యకలాపాలకు ఉపయోగిస్తున్న భవనాల యజమానులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పన్ను తప్పించుకునేందుకు ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్న వారిని నివాస మరియు నివాసేతార పన్ను విధించేల చర్యలు తీసుకుంటామని తెలిపారు.బకాయిలున్న యజమానులు (ఏరియర్స్ ఇంట్రెస్ట్) వన్ టైమ్ సెటిల్మెంట్ 90 మాఫీ ఉండకపోవచ్చని, కావున బకాయిదారులు తమ యొక్క ఆస్థి పన్ను నిర్ణీత గడువులో చెల్లించి మహా నగర్ అభివృద్ధికి తోడ్పడాల్సిందిగా కోరారు డిప్యూటీ కమీషనర్ ప్రజలు తమ యొక్క ఆస్థి పన్ను ఆన్లైన్ ద్వారా, మీసేవ కేంద్రాలలో మరియు బిల్ కలెక్టర్ వద్ద చెల్లించుకోవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో ఏఎంసి, టాక్స్ ఇన్స్పెక్టర్ లు మరియు బిల్ కలెక్టర్ లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

నిజాంపేట్, మార్చి 4, ప్రభాతవార్త

11కేవీ బీవీఆర్ఐటీ ఫీడర్, మా విల్లాస్, రాజీవ్ గాంధీ నగర్ ఫీడర్‌లలో నిర్వహణ పనుల కారణంగా నేడు మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటల వరకు సత్యం వ్యాలీ, సత్యం హైట్స్, బీవీఆర్ఐటీ కాలేజ్, పూజిత లేఅవుట్, మా విల్లాస్, కౌసల్య కాలనీ, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయ ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని బాచుపల్లి ఏఈ ఓ ప్రకటనలో కోరారు.

ఎంజె మార్కెట్ పరిధిలో...

బేగంబజార్,ప్రభాతవార్త: ఎంజె మార్కెట్ 11కెవి విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా బుధవారం మధ్యాహ్నం 2గంటల నుంచి 3గంటల 30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు బేగంబజార్‌సిబిడి ఎడిఇ వెంకటేశ్వర్లు తెలిపారు.తోఫ్‌ఖానా,రిజిస్ట్రేషన్ ఆఫీసు,ఎంజె మార్కెట్,రామకృష్ణ థియేటర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని బేగంబజార్ సిబిడి ఎ.డి.ఇ వెంకటేశ్వర్లు తెలిపారు.కాగా ఉస్మాన్‌గంజ్ 11 కెవి విద్యుత్ మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 2గంటల నుంచి 3గంటల వరకు పూల్‌మార్కెట్,సాగర్ దర్శిని,భర్తన్‌బజార్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

పటాకులు కాల్చిన బిజెపి నేతలు

సికింద్రాబాద్, మార్చి 4 ప్రభాతవార్త:

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఘనవిజయం సాధించిన బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య సాధించిన విజయానికి సికింద్రాబాద్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సీతాఫల్‌మండి చౌరస్తాలో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచి పటాకులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్ గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగ పాణి, కన్వీనర్ కె.నాగేశ్వర్ రెడ్డి, రాచమాల కృష్ణమూర్తి, కనకట్ల హరి, వేణు యాదవ్, రవి ప్రసాద్ గౌడ్,పోచయ్య యాదవ్, అనిత అనుష, సరోజ, రాజేశ్వరి, మంజుల, భానుమతి, డివిజన్ అధ్యక్షులు నరేష్, ఉపేందర్, ఆదర్శ్, సౌందర్య, సాయి, మాజీ అధ్యక్షులు రాజేశ్వరరావు,రాము వర్మ,హనుమంతు ముదిరాజ్, బీజేవైఎం మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ గెలుపు రానున్న రోజులలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అందుకు ప్రజలు ముందుగానే ఎమ్మెల్సీ ఎలక్షన్లో విజయాన్ని అందించారని తెలిపారు.

మాజీ కార్పొరేటర్ మేకల వెంకటేష్ తన ఇంటి పన్ను మొత్తం రూ.4,19,080 చెక్కును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాబీర్ అలీకి అందజేస్తున్న దృశ్యం

"శారదా విజయం" సాహిత్య రూపకం

చిక్కడపల్లి, మార్చి 4 ప్రభాతవారర్త: "నవ్య సాహితీ సమితి" మరియు "నవ్య నాటక సమితి" సంస్థలు సంయుక్తంగా పూర్తిగా మహిళలతో ఒక విశిష్ట సాహిత్య రూపక ప్రదర్శనను ఏర్పాటు చేయబోతున్నట్టుగా నవ్య నాటక సమితి అధ్యక్షులు వేమరాజు విజయ్ కుమార్ వివరించారు. నగరంలోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో నిర్వహించనున్న ఈ "శారదా విజయం" అనే సాహిత్య రూపకంలో డా. జి.ఎల్.కె. దుర్గ, డా. ఉప్పలపాటి కుసుమకుమారి, శ్రీమతి వల్లూరి శ్రీమణి, శ్రీమతి శ్రీపల్లీ ఫణీంద్ర, శ్రీమతి మంచినీళ్ళ సరస్వతీరామశర్మ, శ్రీమతి మంకాల లక్ష్మీమానస, శ్రీమతి గాడిచర్ల స్నేహ రాంచందర్ వంటి ప్రముఖ మహిళా కళాకారులు పాల్గొంటారు. మంగళవారం ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చిక్కడపల్లిలోని సంస్థ కేంద్ర కార్యాలయంలో జరిగింది. ప్రసిద్ధ సాహితీ మూర్తులు దూరదర్శన్ కార్యక్రమ (విశ్రాంత) నిర్వాహకులు డా. వోలేటి పార్వతీశం, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి. గౌరీ శంకర్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ పూర్వ తెలుగుశాఖాధ్యక్షురాలు డాక్టర్. శరత్జ్యోత్స్నారాణి అతిథులుగా పాల్గొనే ఈ సమావేశంలో ప్రఖ్యాత మహిళా మణులకు నవ్య మహిళా పురస్కారాలు అందజేయనున్నట్టు విజయ కుమార్ తెలియజేసారు. పరిపాలనా రంగంలో సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వ ఖజానా లెక్కల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి జి. వసుంధర, సాహిత్య రంగంలో సేవలకు ప్రముఖ కవయిత్రి డా. ముక్తేవి భారతి,విద్యా రంగంలో శ్రీమతి కామిశెట్టి గోదాలక్ష్మి, కళారంగంలో ప్రముఖ నృత్య గురువు శ్రీమతి సుధా మాల ఈ పురస్కారాలు స్వీకరించనున్నారు. ప్రముఖ కవి, నవ్య సాహితీ సమితి అధ్యక్షులు డా. ఆచార్య ఫణీంద్ర ఈ సభకు అధ్యక్షత వహిస్తారని విజయ్ కుమార్ వివరించారు.

సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి

- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

భరత్‌గౌడ్‌ను సత్కరిస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

చిక్కడపల్లి, మార్చి 4 ప్రభాతవార్త: సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజెపి మరింత బలోపేతం కోసం పనిచేయాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. మంగళవారం బిజెపి బిజెపి సికింద్రాబాద్ మహాంకాళి జిల్లా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన గుండగౌని భరత్‌గౌడ్ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. భరత్‌గౌడ్ మాట్లాడుతూ ఈ పదవి తనపై మరింత బాధ్యత పెంచిందని, పార్టీ పటిష్టత కోసం అంకితభావంతో చేసిన సేవలకు గుర్తింపు లభించిందన్నారు. తనకు పదవి కల్పించినందుకు కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, పార్టీ ఇంచార్జ్ బన్సాల్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

టిఎన్‌జిఓ కాలనీలో అక్రమ నిర్మాణాలు సీజ్

-14 అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు తీసుకున్న జీహెచ్ఎంసీ

గచ్చిబౌలి, మార్చి 4 ప్రభాతవార్త

గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని టిఎన్‌జిఓ కాలనీలో అనుమతి లేకుండా చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై జీహెచ్ ఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. గ్రేటర్ ఖజానాకు గండికొడుతూ అక్రమంగా చేపడుతున్న బహుళ అంతస్థుల నిర్మాణాలను అధికారులు సీజ్ చేశారు. టిఎన్‌జిఓ కాలనీలో చేపడుతున్న అక్రమ నిర్మాణాల మీద చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించడంతో మంగళవారం మొత్తం 14 నిర్మాణాలను స్థానిక టౌన్‌ప్లానింగ్ అధికారులు సీజ్ చేసి సదరు నిర్మాణాలకు బ్యానర్లను కట్టారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని ఉమ్మడి రాష్ట్ర హయాంలో ప్రభుత్వ సెక్రెటేరియేట్ ఉద్యోగులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు, హైకోర్టు ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన ఉద్యోగుల కోసం టిఎన్‌జిఓ కాలనీని ఏర్పాటు చేసి ఇళ్ల స్థలాలను మంజూరు చేశారు. కాగా ఇక్కడి స్థలాల్లో గతకొంత కాలంగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. జీహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ విభాగం నుంచి ఎటువంటి అనుమతి తీసుకోకుండా కొన్ని నిర్మాణాలు చేపడుతుండగా, కేవలం జి ప్లస్ టూ అనుమతి తీసుకొని ఏకంగా ఆరు, ఏడు అంతస్థుల నిర్మాణాలు చేపడుతున్నారు. పూర్తిగా రెసిడెన్షియల్ అనుమతి ఉన్న ఈ కాలనీలో కమర్షియల్, వాణిజ్య భవనాలను నిర్మించి పలు హోటళ్లు, దుకాణాలు, వర్కింగ్ హస్టళ్లు, కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నారు. టిఎన్‌జిఓ కాలనీ అక్రమ నిర్మాణాలపై గతంలో పలు పిర్యాదు రావడంతో పాటు కొందరు సదరు అక్రమ నిర్మాణాలపై కోర్టును ఆశ్రయించారు.

టిఎన్‌జిఓ కాలనీలో అక్రమ నిర్మాణాలను సీజ్ చేస్తున్న అధికారులు

దీంతో కోర్టు గతంలోనే ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. కోర్టు అధేశాల మేరకు టిఎన్‌జిఓ కాలనీలో అక్రమ నిర్మాణాలపై చర్యలకు ఉపక్రమించిన శేరిలింగంపల్లి టౌన్‌ప్లానింగ్ అధికారులు కాలనీ వా ్యప్తంగా సర్వే నిర్వహించి, అక్రమ నిర్మాణాలను గుర్తించారు. ఈమేరకు మంగళవారం 14 అక్రమ నిర్మాణాలను సీజ్ చేశారు. సదరు భవనాల ముందు బ్యాకర్లను కట్టి, గేట్లకు తాళాలు వేసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా టౌన్‌ప్లానింగ్ అధికారులు మాట్లాడుతూ టిఎన్‌జిఓ కాలనీలో అక్రమ నిర్మాణాలపై గతంలోనే నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నోటీసులకు నిర్మాణదారులు స్పందించకుండా నిర్మాణాలు చేపట్టడంతో సదరు నిర్మాణాలను సీజ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని, సీజ్ చేసిన భవనాల్లో పనులు చేపడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వ్యవసాయ అభివృద్ధికి ఆధునిక సాంకేతిక ఉపయోగించుకోవాలి

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న రైతులు

హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త:

బయోటెక్నాలజీ ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, జీవనోపాధిని రక్షించడ, దేశఆహార భద్రతను పరిరక్షించడం చాలా ముఖ్యమని వ్యవసాయ నిపుణులు రామ్ కౌండిన్న, అగ్రి ఇన్నోవేషన్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్రామ్ అన్నారు. వ్యవసాయ అభివృద్ధికి కేవలం శాస్త్రానికి పరిమితం కాకుండా అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకోవాలని సూచించారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో రైతు సాధికారత ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కౌండిన్య.. వెంకట్రామ్‌తో పాటు పాటు రైతులు ఐ. అశోక్, నారాయణ, సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. జన్యుపరంగా మార్పు చేసిన పంటలతో దిగుబడి పెరుగు తుందని, రైతుల ఆదాయం మెరుగుపడి పరుగుల మందు వినియోగం తగ్గుతుందన్నారు. ఆహార భద్రత, రైతుల భవిష్యత్తు పరిరక్షణ కు శాస్త్రీయ విధానం పై ఆధారపడి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. బీటి పత్తి రైతుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిందన్నారు. తప్పుడు ప్రచారం, రాజకీయ పార్టీల అలసత్వంతో బీటి పత్తి వంటి పంటలకు దూరమయ్యామయని వ్యవసాయానికి తమకు ఏమి ఆవసరమో రైతులు నిర్ణయించుకోవాలని సూచించారు. ఈసమావేశంలో వివిధ జిల్లాల రైతులు పాల్గొన్నారు.

జూ పార్కులో ఘనంగా ప్రపంచ వన్య ప్రాణుల దినోత్సవం

విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న జూపార్కు క్యూరేటర్ జె.వసంత

చార్మినార్,మార్చి 4 ప్రభాతవార్త :

హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులో ప్రపంచ వన్య ప్రాణుల దినోత్సవం సందర్భంగా మంగళవారం విద్యార్థులకు వైల్డ్ ఎడ్యుకేషనల్ కార్యక్రమాన్ని నిర్వహించారు.జంట నగరాలలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 140 మంది విద్యార్థులు డ్రాయింగ్,వ్యాసరచన,పెయింటింగ్ పోటీలలో పాల్గొన్నారు. జూ పార్కు క్యూరేటర్ జె.వసంత పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో జూ

మురుగునీటికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలి : సిఎం.ప్రకాశ్

డ్రైనేజీ మురుగునీటి సమస్యను శాశ్వత మమ్మత్తు చేపట్టాలని నిరసన తెలుపుతున్న 4వ వార్డు సుమన్ హౌజింగ్ కాలనీ ప్రతినిధులు

కంటోన్మెంట్,మార్చి 4 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం 4వ వార్డు సుమన్ హౌజింగ్ కాలనీ ప్రధాన రోడ్డు మార్గంలో 2 సంవత్సరాల నుంచి డ్రైనేజీ మురుగునీరు ఏరులై పారుతుంది. అందుకు శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సుమన్ హౌజింగ్ కాలనీ ప్రతినిధులు నిరసన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సరిహద్దుల్లో ఉన్న జిహెచ్ఎంసి, కంటోన్మెంట్ బోర్డు అధికారులు పట్టించుకోకపోవడంతో సమస్య జటిలంగా ఉంది. మురునీటి ప్రవాహంతో వాహన చోదకులు, కాలనీ వాసులు రోగాల బారిన పడుతున్నారని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సిఎం ప్రకాశ్, ఉపాధ్యక్షులు మహేశ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రావ్, కమిటీ ప్రతినిధులు మహాత్మారావ్, నరోత్తమ్‌రెడ్డి, డాక్టర్ పవన్, నాగభూషణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభిరుచులకనుగుణంగా ప్రోత్సహించాలి

- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద

కుత్బుల్లాపూర్, మార్చి 4 ప్రభాతవార్త

విద్యార్థుల అభిరుచులతో పాటు వారి ఇష్టాఇష్టాలను తెలుసుకుని ప్రోత్సహిస్తే సమాజం గర్వించేస్థాయికి ఎదుగుతారని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ సూచించారు. కుత్బుల్లాపూర్ డివిజన్ బాపూనగర్‌లోని ఆర్ఎస్‌కె హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలకు స్థానిక మాజీకార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, ట్రస్మా రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కె.రామేశ్వర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివేవిధానం ఇష్టపడి చదివేవిధంగా విద్యార్థుల్లో పాఠ్యాంశాలమధ్య ఆసక్తిని పెంచేవిధంగా ప్రోత్సహించాలన్నారు. ఆర్ఎస్‌కె హైస్కూల్ కరస్పాండెంట్, ట్రస్మా రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కె.రామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యతోపాటు క్రీడలు, సామాజిక కార్యక్రమాల ప్రాధ్యాన్యతలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల్లో ఆయా అంశాలపై జిజ్ఞాసను పెంచుతూ ఆసక్తిగల అంశాలను గుర్తించి ప్రోత్సహిస్తున్నామన్నారు. మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆలోచనా విధానం విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దేందుకు తోడ్పడాలన్నారు. ఆర్ఎస్‌కె హైస్కూల్ ఆకాడమిక్ డైరెక్టర్ కె.ఆరుణ పాఠశాల ప్రణాళికలతో పాటు వివిధ అంశాలను వివరించారు. సమావేశంలో మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, గ్రేటర్ కుత్బుల్లాపూర్ చైర్మెన్ కోలా వెంకటేశ్ ముదిరాజ్, బిర్రు ఆంజనేయులు, గడ్డమీది బాల్‌రాజ్‌గౌడ్, వినోద్‌కుమార్ జాదవ్, దయాకర్, శ్రీశైలం, పాఠశాల కరస్పాండెంట్లు కాయితీ శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి,శ్యామ్, నర్సింహ్మాగౌడ్, మధు కుమార్, ఆంజనేయులుపాల్గొన్నారు.

చిన్నారెడ్డితో సమావేశమైన సర్పంచుల సంఘం జెఎసి ప్రతినిధుల బృందం

రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ జి.చిన్నారెడ్డితో సమావేశమైన సర్పంచుల సంఘం జేఏసీ ప్రతినిధుల బృందం.

బేగంపేట మార్చి 4,ప్రభాతవార్త

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధులు సీఎం ప్రజావాణీ ఇంచార్జి ,రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డిని మంగళవారం కల్సి వినతి పత్రాన్ని అందజేసారు.ఈ సందర్భంగా వారు సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.సర్పంచ్‌ల సమస్యలపై స్పందించిన చిన్నారెడ్డి వారి వినతి పత్రంపై ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి ఎండార్స్‌మెంట్ చేసారు.

డ్రైనేజీలు పొంగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి

-అధికారులకు కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి సూచన

గురుమూర్తిలేన్‌లో పొంగుతున్న డ్రైనేజీ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి.

బేగంపేట మార్చి 4,ప్రభాతవార్త

బేగంపేట డివిజన్ పరిధిలో ఎక్కడా డ్రైనేజీలు పొంగకుండా అధికారులు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి అధికారులకు సూచించారు.మంగళవారం బేగంపేట డివిజన్ పరిధిలోని మయూరి మార్గ్,గురుమూర్తి లేన్ పరిధిలో డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతున్న విషయం తెల్సుకున్న కార్పొరేటర్ ఆ ప్రాంతానికి చేరుకుని ఎయిర్ టెక్ మిషన్ రప్పించి వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేసారు.ఈ సందర్భంగా స్థానికులు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలు రాకుండా ఆయా శాఖల అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే డివిజన్ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు వెలగడం లేదన్న విషయం తన దృష్టికి వచ్చిందని వెంటనే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వీధి దీపాలు వెలిగేలా చూస్తానన్నారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు కూకట్‌పల్లి నియోజకవర్గం బేగంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి నరేష్,యువ నాయకులు ఆరిఫ్,పేపర్ శ్రీను స్థానికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న మండల విద్యాధికారి మదన్‌మోహన్ రెడ్డి

అడ్డగుట్ట, మార్చి 4 ప్రభాతవార్త: ఈస్ట్ మారేడ్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల విద్యాధికారి మదన్‌మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల పిల్లలు దేనిలోను తక్కువ కాదన్నారు. అన్ని రకాల సౌకర్యాలతో, అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ నాగలీలావతి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, అరుణ, మంగమ్మ, విజయలక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

12 గంటల నిర్విరామ పాటల పందిరి

చిక్కడపల్లి, మార్చి 4ప్రభాతవార్త: అలరించిన శేషుగారి పాటల బహార్ - 12 గంటల నిర్విరామ పాటల పందిరి వర్తమాన సంగీత ప్రపంచంలో అపారమైన సేవలందిస్తున్న గొప్ప కళాకారుడు, ఘంటసాల వారి గీతాలకు తన గాత్రంతో తిరిగి ప్రాణం పోసి, భవిష్యత్తు తరాలకు ఆయన సంగీతాన్ని అందించే బాధ్యత తీసుకున్న మహానుభావుడు టి. శేషగిరి రావు అని ప్రముఖ పాత్రికేయుడు సిటీ కల్చరల్ సెంటర్ అధినేత పురుషోత్తం నారగొని అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రముఖ గాయకుడు టి. శేషగిరి రావు ఆధ్వర్యంలో 12 గంటల నిర్విరామ 'శేషు పాటల బహార్' కార్యక్రమం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని కళాభారతి సిటీ కల్చరల్ సెంటర్ లో ఘనంగా జరిగింది. ఈ సంగీత మహోత్సవంలో 40 మంది గాయనీమణులు పాల్గొని శేషగిరి రావుతో గొంతు కలిపి అనేక మధుర గీతాలను ఆలపించి శ్రోతలను అమితానందంతో మైమరిపించారు.. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమలో పురుషోత్తం నారాగొని మాట్లాడుతూ శేషగిరిరావు తన గాత్రంతో

గాయకుడు శేషును సత్కరించిన దృశ్యం

శ్రోతలను ఉర్రూతలూగించారని, ఘంటసాల అవార్డు వంటి అనేక ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందుకున్న గొప్ప గాయకుడు అని అన్నారు. సంగీతానికి అంకితభావంతో సేవలందిస్తూ, ఘంటసాల గాత్రం తరతరాలకు వినిపించేలా చేస్తున్న సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయన్నారు. లక్ష్మీప్రియ వాఖ్యత గా సభికులను అలరించగా, ఎంవీస్ లక్ష్మీ , ఉష మోడి (బుజ్జమ్మ) గ్రూప్ అడ్మిన్, నివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

8న మహిళలపై హింసకు నో అనే అంశంపై బహిరంగ సభ, వాక్‌థాన్

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న

సైఫాబాద్, మార్చి 4 ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8వ తేదీన హైదరాబాద్ ప్రసూతి మరియు గైనకాలజీకల్ సొసైటి, ఫోగ్సీ సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం ఆరున్నర గంటలకు నక్లెస్ రోడ్డులోని ప్రసాద్ ఐమాక్స్ థీయెటర్ ప్రక్కన ఉన్న హెచ్ఎండిఎ మైదానంలో ధీరా మహిళలపై హింసకు నో అనే అంశంపై బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఎఫ్ఐజిఓ కోశాధికారి డాక్టర్ ఎస్.శాంతకుమారి, ఓజిఎస్‌హెచ్ కార్యదర్శి డాక్టర్ మంజులరావు, ధీరా మాజీ అధ్యక్షురాలు డాక్టర్ జి. జమునాదేవి తెలిపారు. మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఈ బహిరంగ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొంటారని, అలాగే ఐటి ఈఅండ్‌సి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్, యశోద అసుపత్రి ఎండి డాక్టర్ సురేందర్‌రావు తదితరులు గౌరవ అతిథులుగా పాల్గొంటారని చెప్పారు. అనంతరం వాక్‌థాన్ కార్ యక్రమం జరుగుతుందని, ఇందులో అన్ని వర్గాలకు చెందిన వారు 1000 మందికిపైగా పాల్గొంటారని వారు తెలిపారు.

10న ఆరెకటిక సమస్యలు పరిష్కారం కోసం భారీ బహిరంగ సభ

సమావేశంలో మాట్లాడుతున్న చెకోలేకర్ శ్రీనివాస్

సైఫాబాద్, మార్చి 4 ప్రభాతవార్త: అన్ని రంగాలలో వెనుకబడ్డ ఆరె కటికల సమస్యల డిమాండ్ల సాధనకై ఈ నెల 10న నగరంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలంగాణ ఆరె కటిక సంఘం జాతీయ అధ్యక్షుడు, మాజీ కార్పోరేటర్ చెకోలేకర్ శ్రీనివాస్ తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్ళు గడిచినా విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక రంగాలలో ఎంతో వెనుకబడ్డ అరె కటికల గురించి ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేరకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత జనగణనలో బిసి కులగణన చేపట్టారని, ఆరెకటికల సమస్యలను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ఆరెకటికలంతా ఐక్యంగా ఉండాలని సూచించారని, ప్రభుత్వానికి విలైతే ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని, అరె కటికలకు ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేసి 200 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని, అలాగే నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటి చేసేందుకు అవకాశం కల్పించాలని, జియాగూడలో మండిని అభివృద్ధి చేయాలని, అలాగే మూసివేసిన వాటిని తిరిగి పునరుద్ధరించాలని కోరారు. 10 వ తేదీన జరిగే బహిరంగ సభను ఆరెకటికలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతులను ప్రభుత్వం నిర్వహించాలి

సైఫాబాద్, మార్చి 4 ప్రభాతవార్త: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలి ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర డిమాండ్ చేశారు. ఈ ప్రముఖుల వర్ధంతులను పురస్కరించుకుని మంగళవారం హిమాయత్‌నగర్‌లో వారు వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించి, మాట్లాడారు. వర్ధంతులను పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా క్రీడోత్సవాలు, డ్రగ్స్, మత్తుపదార్థాల వ్యతిరేక క్యాంపెయిన్‌లు, యువకవి గాయకుల సమ్మేళనం, రక్తదాన శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు, సదస్సులు, ర్యాలీలు, కాగడాల ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నాయకులు నెర్లకంటి శ్రీకాంత్, రవి, శంకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి స్త్రీ విద్య నేర్చుకొని స్వయం స్వావలంబనతో ఎదగాలి

-శాసన మండలి ప్రతి పక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి

మహిళలకు పురస్కారాలు ప్రదానం చేస్తున్న శాసన మండలి ప్రతి పక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి

చిక్కడపల్లి, మార్చి 4 ప్రభాతవార్త: ప్రతి స్త్రీ విద్య నేర్చుకొని స్వయం స్వావలంబన తో ఎదగాలని శాసన మండలి ప్రతి పక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మంగళవారం రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శ్రీ త్యాగరాయ గానసభ నిర్వహణ లో గాన సభ ప్రధాన వేదిక పై అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన వివిధ రంగాలకు చెందిన ప్రతిభా వంత మహిళలకు పురస్కారాలు బహుకరించే కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిరికొండ మధుసూదనాచారి పాల్గొని సామాజిక సేవా కార్యకర్త ఆత్మీయ నిర్మల, సంఘ సేవకురాలు భాగ్యలక్ష్మి, శీలతావర్మ, జానపద గాయని శ్రీమణి కి పురస్కారాలు బహుకరించి మాట్లాడారు. స్టీలు ఆర్థికం గా స్వాతంత్ర్య వున్నప్పుడే వారికి కుటుంబ పరంగా సమాజం లో గుర్తింపు లభిస్తుంది అన్నారు ఇందుకోసం ప్రతి స్త్రీ విద్య నేర్చుకొని స్వయం స్వావలంబనతో ఎదగాలని సూచించారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షత వహించిన సభలో గానసభ పాలక మండలి సభ్యురాలు గుండవరపు గీతాదేవి పాల్గొన్నారు

డా.పోడూరి శ్రీనివాస్‌రావుకు 25 ప్రపంచ రికార్డులు

రికార్డు పురస్కారాలు అందుకుంటున్న శ్రీనివాస్‌రావు

హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త:

ప్రముఖ కవి, రచయిత, చిత్రకారుడు, రివర్స్ రైటింగ్ నిపుణులు (మిర్రర్ ఇమేజ్), డా. లయన్ పోడూరి శ్రీనివాస్ రావుకు 25 అంతర్జాతీయ రికార్డు పురస్కారాలు లభించాయి. అంతర్జాతీయ సంస్థ ప్రగ్యాన్ స్కోర్ మోర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో థాయిలాండ్ లోని పట్టయ నగరంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పర్యాటక సంస్థ అధినేత్రి తిప్పవాన్, కమ్యూనికేషన్ నిపుణురాలు కుమారి చెర్రీ చేతుల మీదుగా ఆయన ఆవార్డులు స్వీకరించారు. రివర్స్ రైటింగ్ ప్రక్రియలో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ ..భారత జాతీయ గేయమైన "వందేమాతరం"ను తెలుగు, ఇంగ్లీషు, హిందీ మూడు భాషల్లో రివర్స్ రైటింగ్ ప్రక్రియలో వ్రాసిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. దీంతో ఆయనకు ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఏషియన్ వరల్డ్ రికార్డ్స్, బ్రిటిష్ వరల్డ్ రికార్డ్స్, సుప్రీమ్ వరల్డ్ రికార్డ్స్,జెమ్స్ వరల్డ్ రికార్డ్స్ సంస్థలు 25 ప్రపంచ రికార్డులను అందచేసాయి.

బోయిన్‌పల్లి మార్కెట్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి : సిఈఓ మధుకర్ నాయక్

కంటోన్మెంట్,మార్చి4 ప్రభాతవార్త: తెలంగాణలో అతి పెద్ద గుర్తింపు పొందిన బోయిన్‌పల్లి మార్కెట్‌లో రోడ్లు,డ్రైనేజీ, మంచినీరు వంటి మౌళిక సదుపాయాలు మెరుగుపర్చాలని కోరుతూ బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ ఆర్. ఆనంద్ బాబు, వైస్.చైర్మన్ డి.బి.దేవేందర్ (దేవుడు), కార్యదర్శి వెంకన్నలు కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌కు విజ్ఞప్తి చేశారు. బోర్డు కార్యాలయంలో సిఈఓను కలిసి మార్కెట్‌లో నెలకొన్న కనీస మెరుగుపర్చాలని ఆయన దృష్టికి తెచ్చారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యలు జటిలంగా ఉండడంతో రైతులు, హమాలీలు, కూరగాయల వ్యాపారులు,మార్కెట్ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్‌లో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఒక సారి మార్కెట్‌ను విజిట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుకు సిఈఓ మధుకర్ నాయక్ సానుకూలంగా స్పందించినట్లు చైర్మన్ ఆనంద్ బాబు తెలిపారు.

కంటోన్మెంట్ బోర్డు సిఈఓతో బేటీ అయిన బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ ఆనంద్‌బాబు, వైస్.చైర్మన్ దేవుడు,కార్యదర్శి వెంకన్న

సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనాలి

సైఫాబాద్, మార్చి 4 ప్రభాతవార్త: వాసవి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, తలసెమియా, సికిల్ సొసైటి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం లక్డికాపూల్‌లోని కళాశాల ప్రాంగణంలో రక్తదాన శిబిరం ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని వాసవి కళాశాల సంయుక్త కార్యదర్శి ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరం తలసెమియా రోగులకు అత్యంత అవసరమని, తలసెమియా రోగులు జీవితాంతం నిరంతరం రక్తాన్ని తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఇలాంటి శిబిరాలను తరుచు ఏర్పాటు చేస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. డాక్టర్ ఎస్.వి.రమణ మాట్లాడుతూ తలసెమియా వ్యాధి గ్రస్తులు నెలకు రెండు సార్లు రక్తం తీసుకోవాలని, ఈ వేసవి కాలంలో రక్తం లభించడం చాలా కష్టమని, అలాంటిది తమ కళాశాల విద్యార్థులు, ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొనడం గోప్ప విషయమని వారిని అభినందించారు. ముఖ్యంగా వాసవి ఎన్ఎస్ఎస్ యూనిట్ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదిలక్ష్మి, దుర్గాదేవి, ప్రోగ్రాం ఆఫిసర్లు డాక్టర్ పి.వి. రావు, ఎం.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ కోసం కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలి

కార్పోరేటర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న స్థానికులు

నాచారం, మార్చి 4 ప్రభాతవార్త: నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలంలో సీనియర్ సిటిజన్స్ కొరకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని నాచారం డివిజన్ సీనియర్ సిటిజన్ సభ్యులు కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తప్పకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో సీనియర్ సిటిజన్స్ భవనం నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాయిబాబా, ప్రేమ్ కుమార్, ఎల్లేష్, శ్రీశైలం, జగన్నాదం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH)
ABR.CF.No: 243 Of 2024

BETWEEN:
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, Ameerpet BRANCH, represented by its Foreman/Branch Manager.
...Disputant
and
MR. G. VENKATESH & Others
...OPPONENTS

1. MR. G. Venkatesh, S/o. G. Sri Ramulu Damodaram, DOB : 29-09-1980, W/as: Officer, Emp Code: 6619, M/s. Optiemus Infracom Limited, D.No: 8-3-960/4, Beside Axis Bank, Sri Nagar Colony, Hyderabad-500073, R/o H.No: 4-27-1-1, Plot No.30 A, Sultanpuram, Balaji Nagar, Mamidalapadu Kurnool-518001. Mob: 9177992262. (Previous Address : R/o. H.No. 9-1-364/C/7, Sai Nilayam, Prasanth Nagar, Langerhouse, Hyderabad-500008.

2 . Mr. A. Kishore Sunil Vijay Kumar, S/o A. Jayanna, DOB : 23-05-1982, W/as: Sales Manager, Emp Code: OFL10278, M/S. Origo Finance Pvt Ltd, D.No : 76-106, A5-3, S S Arcade, Upstair of Yamaha Show Room, Guru Raghavendra Nagar, Ballery Road, Kurnool, A.P-518003. Mob:8008534040, Ph No: 6281777791, R/o. H.No: 44/10B, Praskashnagar, Opp: Bharath Petrol Pump, Kurnool, A.P-518004.

3. Mr. T. Satyanarayana Singh, S/o. T. Sudershan Singh, DOB: 19-10-1981, W/as : JR Asst. Emp Code: 2512369, Govt Girls High School, Moghalpura, Hyderabad, T.S-500005. Mob: 9652767919, R/o. H.No: 9-1-364/C/10/1, Bapughat, Prashanthi Nagar, Langer House, Hyderabad, T.S-500008.

4. Mr. P. Nayak, S/o. T. Ramakanta Nayak, DOB: 12-08-1985, W/as: Ware House Incharge, Emp Code: 10020, M/S. VRP Telematics Pvt. Ltd, H.No: 8-86/3, Besides Sai Geetha Ashram, Devarmyal, Medchal, Hyderabad-78. Mob:8125987968, R/o. Plot No.24, Chandra Nagar Colony, Rasoolpura, Sec-03.

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs.1,98,331=00** (Rupees One Lakh Ninety Eight Thousand Three Hundred Thirty One) same is posted to **20.03.2025** to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 03.00 p.m. If you fail to attend the Office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//
Sd/- R. CHAKARDHAR ADVOCATE
H.NO:6-1 -295/1, PADMARAO NAGAR SECUNDERABAD.

గౌరవనీయ ది నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ఎడుట
బెంచ్
హైదరాబాద్ వద్ద
కంపెనీ దరఖాస్తు
C.A. NO.18/66/HDB/2024
2013, కంపెనీల చట్టం (18 ఆఫ్ 2013) యొక్క విషయంలో
2013, కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 66 యొక్క విషయంలో
తో చదువబడే,
2016, నిబంధనలు (కంపెనీ యొక్క షేర్ క్యాపిటల్ యొక్క తగ్గింపు కొరకు విధానం) ది నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క నిబంధన 2 మరియు 3 మరియు
సదరు చట్టం మరియు నిబంధనలు యొక్క అన్ని ఇతర వర్తించే ఏర్పాట్లు మరియు
షేర్ క్యాపిటల్ యొక్క తగ్గింపు విషయంలో
యొక్క
GRAVS పాలమూర్ సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్

M/s. Gravs పాలమూర్ సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్, 1956 కంపెనీల చట్టం యొక్క ఏర్పాట్లు క్రింద 23.05.2008న ఇన్‌కార్పొరేటెడు అయిన ఒక కంపెనీ CIN: U52100TG2008PTC059294 కలిగి వున్నదీ మరియు దాని నమోదిత కార్యాలయం 509001, ఇండియా, తెలంగాణ, మహబూబ్‌నగర్, న్యూగంజ్, కొత్తదేరువురోడ్, 1-7-218/5 వద్ద కలిగివున్నదీ, దాని మేనేజింగ్ డైరక్టర్ లక్ష్మీనరసింహాస్వామి ఇమ్మడిసెట్టి (DIN: 02182891) ఈ-మెయిల్: elnswamy@gmail.com, ఫోన్: 9505095095 వారిచే ప్రాతినిధ్యం కలిగివున్నది.

...దరఖాస్తుదారుని కంపెనీ

గౌరవనీయ NCLT వారిచే పాస్ట్ అయిన ఉత్తర్వుకు అనుసరించి మరియు 2013, ది కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 66(4)కు అనుసరించి ప్రకటన యొక్క ప్రచురణ

గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT) హైదరాబాద్ వద్ద బెంచ్, 18-12-2024 తేదీన దాని ఫైనల్ ఉత్తర్వు ప్రకారం, కంపెనీ దరఖాస్తు నం. CA.No.18/66/2024 కలిగి వున్నదీ, 2016, నిబంధనలు (కంపెనీ యొక్క షేర్ క్యాపిటల్ యొక్క తగ్గింపు కొరకు విధానం) నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌తో చదువబడే 2013, కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 66 క్రింద దాఖలైన కంపెనీ దరఖాస్తు దాని కంపెనీ యొక్క షేర్ హోల్డర్‌లచే పాస్ అయిన 13-02-2024 తేదీ ప్రత్యేక తీర్మానం హర్షామోదంతో ధ్రువపరుస్తోంది. ఆ ప్రత్యేక తీర్మానం రూ.42,00,000/- (రూపాయలు నలభై రెండు లక్షలు మాత్రమే) నుండి పెట్టుబడి యొక్క తగ్గింపు కొరకు, దానిని 4,20,000 (నాలుగు లక్షల మరియు

యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలి : డిసిపి మధుకర్ స్వామి

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న డిసిపి మధుకర్ స్వామి, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాజశేఖర్ తదితరులు

మలక్ పేట , మార్చి 4, ప్రభాతవార్త: యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అంబర్ పేట పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డిసిపి మధుకర్ స్వామి పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ లోని క్రియేటివ్ మల్టీమీడియా మేనేజింగ్ డైరెక్టర్ బుగ్గవీటి రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిపి మధుకర్ స్వామి, మలక్ పేట ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్ లు విచ్చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడంతో విలువైన ప్రాణాలను కాపాడిన వారమవుతామని పేర్కొన్నారు. ఇటువంటి సమాజ సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులు రాజశేఖర్, రక్తదాతలను ఈ సందర్భంగా వారు అభినందించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బుగ్గవిటి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా తలసీమియా వ్యాధి బారిన పడ్డ చిన్నారుల కోసం రక్తదాన శిబిరంను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్న సంస్థ క్రియేటివ్ మల్టీ మీడియా సంస్థ అని తెలిపారు. రక్తదానం చేసిన వారందరికీ సర్టిఫికెట్లను అందజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సంస్థకు చెందిన ప్రతినిధులు, పలువురు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి కృషి : డైరెక్టర్ సురేంద్రమోహన్

డైరెక్టర్ సురేంద్రమోహన్ ను సన్మానిస్తున్న టీఎన్జీవో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల రాష్ట్ర ఫోరం అధ్యక్షులు చిలకా నరసింహారెడ్డి, ఎన్ జిఎస్ దామోదర్ తదితరులు

మలక్ పేట ,మార్చి 4, ప్రభాతవార్త: వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తామని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ సురేంద్రమోహన్ పేర్కొన్నారు . టీఎన్ జిఓ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల రాష్ట్ర ఫోరం అధ్యక్షులు చిలక నరసింహారెడ్డి, కార్యదర్శి ముకరం, సహ అధ్యక్షులు వెంకటేశం, సెంట్రల్ యూనియన్ కార్యవర్గ సభ్యులు సంతోష్, ఎస్ జి ఎస్ దామోదర్, కార్యదర్శులు వెంకట్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సురేంద్రమోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.

ఉద్యమకారులకు ఇల్లు స్థలాలు కేటాయించాలి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న ఉద్యమకారులు

తుర్కయంజాల్ మార్చి 4 ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారిని కలిసిన ఉద్యమ నాయకుడు కొంతం యాదిరెడ్డి బృందం ప్రత్యేక రాష్ట్రం కోసం వీరోచితంగా పోరాడిన ఉద్యమకారులకు ఇంటి స్థలాలను వెంటనే చూపాలంటూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి లేఖ రాశారు. తిరుమల హిల్స్‌లోని ఎమ్మెల్యే నివాసంలో రంగారెడ్డిని టీయూఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు ఇచ్చేలా కృషి చేయాలని ఎమ్మెల్యే రంగారెడ్డిని కోరారు. దీనికి వెంటనే స్పందనేతలు కలిశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకుదించిన ఆయన రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. తెలంగాణ ఉద్యమానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి ఎంతోమంది నాయకులు వెన్నుదన్నుగా నిలిచి, తమ ఆస్తులను సైతం పోగొట్టుకున్నారన్నారని, అలాంటివారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంగళవారం వారు మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ అండగా ఉంటుందని, ఇళ్ల స్థలాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు దబ్బికార్ శ్రీనివాస్, బోసుపల్లి వీరేశ్‌కుమార్, నారాయణరెడ్డి, నక్క జంగయ్యగౌడ్, దుగ్గాని శ్యామల, మహేందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి గెలుపుతో సైదాబాద్‌లో బిజెపి నాయకుల సంబరాలు

సుభాష్ చందర్జీకి స్వీటు తినిపిస్తున్న కొత్తకాపు రవీందర్‌రెడ్డి

సైదాబాద్, మార్చి 4 ప్రభాతవార్త: రాబోయే రోజుల్లో తెలంగాణా లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు మరోసారి రుజువు చేశాయని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య విజయం సాధించిన సందర్భంగా సైదాబాద్ మెయిన్ రోడ్డుపై బిజెపి నాయకులు స్వీట్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్తకాపు అరుణ మాట్లాడుతూ బిజెపిపై నమ్మకంతో ఎమ్మెల్సీగా కొమరయ్యను ఉపాధ్యాయులు గెలిపించారని అన్నారు. తెలంగాణా భవిష్యత్తును ఈ గెలుపుతో ఉపాధ్యాయులు నిర్ణయించేశారని అన్నారు. పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థి అంజిరెడ్డి కూడా తప్పకుండా విజయం సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ డిప్యూటీ మేయర్ జి.సుభాష్ చందర్జీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, ముద్దం శ్రీకాంత్‌రెడ్డి, రమణ్ సింగ్, రవి, సుధీర్, సుభాష్, ప్రవీణ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీవాసులు ఎలాంటి భయాందోళనకు గురికావొద్దు : ఎమ్మెల్యే

వనస్థలిపురం మార్చి4, ప్రభాతవార్త : గత కొన్ని రోజులుగా వాట్సాప్ గ్రూపులలో ప్రచారం అవుతున్న బి.యన్.రెడ్డి. నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ కలన్ 201/1 సర్వేనెంబర్ లో రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని గుర్రం గూడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ ఆర్ ఓ)నుంచి వనస్థలిపురం సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కు ఉత్తరం రావడంతో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్లు నిలిపివేశారని కాలనీవాసులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో సమస్య తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సంబంధిత ఫారెస్ట్ అధికారులు డిఎఫ్ఓ సుధాకర్ రెడ్డి తో ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ రెడ్డికి ఫోన్ చేసి ల్యాండ్ స్వరూపాన్ని వివరించారు.ఇది అటవీ భూమి కాదని,గతంలో హుడా లేఔట్ కోసం 77 ఎకరాలు ఫారెస్ట్ ఎన్ఓసి కూడా ఇవ్వడం జరిగిందని,అలాగే 118 జీ.ఓ..కింద కూడా ఈ కాలనీవాసులకు కన్వినియన్స్ డీడులు కూడా ఇవ్వడం జరిగిందని వారికీ వివరించారు.అలాగే రిజిస్ట్రేషన్స్ పునరుద్దరణ కొరకు డిఎఫ్ఓకి అడ్రెస్ చేస్తూ ఒక లెటర్ కూడా కాలనీవాసులతో పంపుతున్నట్టు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి డిఎఫ్ఓకి తెలియజేశారు.దానిలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కాలనీ సంక్షేమ సంఘము నాయకులను తీసుకొని సైఫాబాద్ లోని అరణ్యభవన్ లో డిఎఫ్ఓ సుధాకర్ రెడ్డి ని కలిసి వారికీ సమస్య వివరించారు.ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు సమస్య తీవ్రతను గుర్తించిన డిఎఫ్ఓ సానుకూలంగా స్పందించి,రిజిస్ట్రేషన్స్ పునరుద్దరణ కొరకు తాను ఇంకొక లెటర్ ఎఫ్ఆర్ఓ కి మరియు వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ గారికి రాస్తానని,కొద్దిరోజులోనే సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యేకి మరియు కాలనీవాసులకు డిఎఫ్ఓ సుధాకర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ 118 జీ.ఓ..కు సంబంధించిన కాలనీవాసులు ఎలాంటి భయాందోళనకు గురికావొద్దు అని అన్నారు.దయచేసి పుకార్లు నమ్మొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.ఏన్.రెడ్డి. నగర్ భారాస పార్టి అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,బి.ఏన్.రెడ్డి.నగర్ కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి,సెక్రటరీ ధనరాజ్,ఎస్.కె.డీ.నగర్ కాలనీ గౌరవ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి,సెక్రటరీ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరు హామీలను వెంటనే అమలు చేయాలి : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కాలనీలో పర్యటిస్తున్న సబితమ్మ

హుడా కాంప్లెక్ ,4 మార్చ్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రాన్ని విజన్ లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నాడని, పది రూపాయల పనికి 100 సార్లు ప్రభుత్వాన్ని అడగాల్సి దుస్థితి ఏర్పడిందని మహేశ్వరం శాసనసభ్యురాలు, మాజీమంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం సరూర్నగర్ డివిజన్ పరిధిలోని హుడా కాంప్లెక్స్ లో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్నందున మంచినీటి సమస్య , డ్రైనేజీ వ్యవస్థ, శానిటేషన్ లపై సమస్యల్ని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. హుడా కాంప్లెక్స్ లోని పార్కులో మెయింటెనెన్స్ సరిగా లేదని, రాత్రి సమయంలో ఆకతాయిలు , పోకిరిలు పార్కులోకి రాకుండా చూడాలని అన్నారు. మహిళా భవనాన్ని ఈ నెలాఖరు వరకు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని, అధికారులను బాధ్యతగా పనిచేయించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, 6 గ్యారంటీలు ఏవి అమలు కావడం లేదని,హామీలు అమలైనట్టు నగరం మొత్తం ప్లెక్సీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. ఎలక్షన్ల సమయంలోనే రాజకీయాలు మాట్లాడాలని, తర్వాత అభివృద్ధి పై దృష్టి సారించాలని అన్నారు. కానీ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిరోజు ఎలక్షన్ల సమయంలో మాట్లాడినట్టే మాట్లాడుతున్నారని, అలా కాకుండా ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్ రెడ్డి, ధర్పల్లి అశోక్, సుశీల రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ ఇస్మాయిల్, సాలమ్మ, శృతి, సునీల్ యాదవ్, ఆకుల అరుణ్, రాజు యాదవ్ శ్రీనివాస్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు తదితరులు, పాల్గొన్నారు.

మల్కాజిగిరి విద్యార్థులకు నైపుణ్యాల శిక్షణ

నేరేడ్ మెట్ మార్చి 4,ప్రభాతవార్త : మల్కాజ్‌గిరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిలయన్స్ ఫౌండేషన్, కళాశాల ప్లేస్మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో 21వ శతాబ్దపు నైపుణ్యాల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది. రిలయన్స్ ఫౌండేషన్, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ మద్దతుతో, 21వ శతాబ్దపు నైపుణ్యాల శిక్షణ, మల్కాజ్‌గిరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చివరి సంవత్సరం విద్యార్థుల కోసం వారంతోజుల కార్యక్రమాన్ని ప్రారంభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు తెలియజేసారు. కళాశాల విద్యార్థులను భవిష్యత్ అవసరాలకొరకు ఉపాధి నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం మరియు నైపుణ్యం కలిగిన యువతకు ఉద్యోగ అవకాశాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు మాట్లాడుతూ, చివరి సంవత్సరం విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు ఉపాధిని పొందేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మల్లిక నొక్కి , ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. రాజేష్ కుమార్ ,లెక్చరర్లు వినోద్, తిరుమలేశ్, అనుషా రెడ్డి, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

దొమల నివాణానికి అవసరమైన చర్యలు

కాలనీవాసులతో మాట్లాడుతున్న రంగ నరసింహ గుప్తా

ఎల్.బి.నగర్, మార్చి 4 ప్రభాతవార్త: చైతన్యపురి డివిజన్ పరిధిలోని కాలనీలలో దొమల సమస్య పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగ నరసింహ గుప్తా పేర్కొన్నారు. పలు కాలనీల వాసులు దొమల సమస్యపై పిర్యాదు చేయగా కార్పొరేటర్ మంగళవారం అధికారులతో చర్చించి మూసీలో ఉన్న దొమల బ్రీడ్ ను డ్రోన్ ల ద్వారా పిచికారి చేసి దొమల నివారణ చర్యలను ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్స్ ద్వారా మూసి నది పరివాహక ప్రాంతంలో ఎంటమాలజీ సిబ్బందితో చర్యలు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ మేనేజర్ రాంబాబు, జవాన్ రంజిత్, బీజేపీ నాయకులు రుద్రారపు శంకర్, జి. వినోద్ యాదవ్, వెంకన్న , నరేందర్ రెడ్డి, అంజి , వెంకట్ రమణ , శ్రీనివాస్ పాల్గొన్నారు.

జిల్లెలగూడ పాత గ్రామం, కాలనీలకు రోజు విడిచి రోజు తాగు నీరివ్వాలి: పోరెడ్డి

జల మండలి కార్యాలయంలో వినతి పత్రం ఇస్తున్న పోరెడ్డి భాస్కర్‌రెడ్డి

సరూర్‌నగర్, మార్చి 4 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో వేసవి ప్రారంభ దశలోనే నీటి ఎద్దడి తీవ్రమవుతున్న నేపథ్యంలో జిల్లెలగూడ పాత గ్రామంతో పాటు వివిధ కాలనీలకు రోజు విడిచి రోజు మంచి నీటిని సరఫరా చేయాలని 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పోరెడ్డి పద్మా భాస్కర్‌రెడ్డి జలమండలి అధికారులను కోరారు. ఈ మేరకు సాహెబ్‌నగర్‌లోని జల మండలి కార్యాలయంలో జిఎంకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో నీటి ఎద్దడి సమస్య తీవ్ర రూపం దాలుస్తున్నదనీ దీంతో జిల్లెలగూడ పాత గ్రామం, వెంకట సాయి ఎన్‌క్లేవ్, కమలానెహ్రూ నగర్, దాసరి నారాయణరావు కాలనీ తదితర ప్రాంతాల్లో మంచి నీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు తక్షణమే స్పందించి ఆయా ప్రాంతాలకు రోజు విడిచి రోజు తాగు నీటిని సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గజ్జెల రాంచందర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తా : చల్లా నర్సింహారెడ్డి

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న టియుడిఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, మార్చి 4 ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లాలో జిఓ 51, అమృత్ పథకం ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులపై క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించనున్నట్లు తెలంగాణ పట్టణ ఆర్థిక మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టియుడిఎఫ్ఐడిసి) ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి వెల్లడించారు. నగరంలోని మాసాబ్‌ట్యాంక్‌లోనున్న టియుడిఎఫ్ ఐడిసి కార్యాలయంలో మంగళవారం నర్సింహారెడ్డి అధ్యక్షతన జిల్లాలో జరుగుతున్న సంబంధిత అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిఓ 51, అమృత్ పథకాల ద్వారా జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. ఈ మేరకు ఆయా పనుల గురించి ఆయన కూలంకషంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ అతి త్వరలో జిల్లాలోని మున్సిపాలిటీల్లో పర్యటించి పనులపై క్షేత్ర పరిశీలన జరుపుతానని స్పష్టం చేశారు. అదే విధంగా స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి సమీక్ష నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్ఇలు విశ్వనాథ్ రాజు, చిన్నారావు, వెంకటేశ్వర్లు, జ్యోతిర్మయి, ఇఇలు విజయ భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎంఇలు సందీప్, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎన్ఆర్ హోమ్స్ సమస్యలపై కమిషనర్‌కు వినతి

కమిషనర్ సరస్వతికి వినతి పత్రం ఇస్తున్న మర్రి నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, మార్చి 4 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎంఎన్ఆర్ హోమ్స్ కాలనీకి సంబంధించిన వీధి దీపాలు, రోడ్ల పరిశుభ్రత, డ్రైనేజీల తదితర మౌళిక సదుపాయాలకు సంబంధించిన నిర్వహణ సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కమీషనర్‌ను కోరారు. ఈ మేరకు కాలనీ గౌరవాధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో వారు కమీషనర్‌ను కలిసి ఆయన చేతుల మీదుగా కమీషనర్ సరస్వతికి ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీకి సంబంధించిన వీధి దీపాలను నిర్వహణను మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి తీసుకోవాలని కోరారు. అదే విధంగా కాలనీలోని అంతర్గత రోడ్ల పరిశుభ్రత, డ్రైనేజీ సమస్యల పరిష్కారం తదితర సేవలను కార్పొరేషన్ ద్వారా జరిగేటట్లు చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. అయితే కాలనీవాసుల వినతికి సానుకూలంగా స్పందించిన కమీషనర్ తగిన చర్యలు తీసుకుంటామని వారికి హామీనిచ్చారు.

కట్టమైసమ్మ ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం

రామంతాపూర్, మార్చి 4 ప్రభాతవార్త : రామంతాపూర్ ప్రధాన రహదారిలోని శ్రీ కట్టమైసమ్మ ఆలయంలో శ్రీ విజయ గణపతి, కాశీ విశ్వేశ్వరస్వామి, సుబ్రహ్మణేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాప వేడుకలు నేటి నుంచి రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ బండారు వెంకట్రావ్ తెలిపారు. ఆలయంలో ఈనెల 4వ తేది నుంచి 6వ తేది వరకు ప్రతిష్టాపన ఉత్సవాలు జరుగుతున్నాయని,ఈ సందర్భంగా యంత్ర ప్రతిష్ట నిర్వహిస్తున్నామని తెలిపారు.భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎమ్మెల్యేకు వేంకటేశ్వరా కాలనీ వాసులు వినతి

సబిత ఇంద్రారెడ్డికి వినతి పత్రం సమర్పిస్తున్న కాలనీ వాసులు

హుడా కాంప్లెక్, 4 మార్చ్, ప్రభాతవార్త: సరూర్ నగర్ డివిజన్, వేంకటేశ్వర కాలనీ లొని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి ఇంద్ర రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కాలనీ పసిడెంట్ ధనం రెడ్డి,జనరల్ సెక్రటరి కనకా రావు , వైస్ ప్రసిడెంట్ శ్రీనివాస్ రావు , ట్రెసరర్ సాయి కిరన్ మరియు కాలనీ సభ్యులు విజయ కుమార్, బలరాజ్ గుప్తా, మాధవ రావు, సుధాకర, నరేష్ , శ్యామ్ సుందర్, ప్రతాప్ రెడ్డి, గోవర్ధన్ పాల్గొన్నారు.

దోమల నివారణ కోసం ప్రత్యేక చర్యలు

మూసారంబాగ్ మూసి పరిహార ప్రాంతంలో దోమల నివారణ కోసం స్ప్రే చేయిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ తదితరులు

మలక్ పేట ,మార్చ్ 4, ప్రభాతవార్త : దోమల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మూసారంబాగ్ లోని మూసి పరివాహక ప్రాంతం వెంబడి ధోబి ఘాట్ వద్ద ఎంటమాలజీ సిబ్బందితో కలిసి దోమల నివారణ కోసం స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశలవారీగా దోమల నియంత్రణ కోసం అన్ని రకాల పద్ధతులు, నివారణ చర్యలు చేపట్టడం జరిగిందని వివరించారు. మరో రెండు రోజులపాటు మూసీ నదులో డ్రోన్ స్ప్రే కొనసాగించడంతోపాటు శానిటైజేషన్ స్ప్రా ను సాధారణ స్థాయి కంటే ఎక్కువ మోతాదులో చేయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ సూపర్ వైజార్ గున్నప్ప, సురేష్, వెంకటేష్, ప్రదీప్, రాములు, కొంగర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మాదన్నపేట మార్కెట్‌లో వైస్ చైర్మన్ తనిఖీ

మార్కెట్‌లో తనిఖీ చేస్తున్న వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్

సైదాబాద్, మార్చి 4 ప్రభాతవార్త: మాదన్నపేట కూరగాయల మార్కెట్‌లో మంగళవారం తెల్లవారుఝామున హైద్రాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మార్కెట్లో జరుగుతున్న వ్యాపార కార్యకలాపాలు, సమస్యలను ఆరాతీశారు. మార్కెట్‌లోకి లారీలు తదితర వాహనాల్లో వస్తున్న కూరగాయల ఎంట్రీ జరుగుతుంతా లేదా అని పరిశీలించారు.కోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మాదన్నపేట మార్కెట్‌లోని వ్యాపార కార్యకలాపాలపై ఫిర్యాదులు రావడంతో ఆకస్మిక తనిఖీ చేసినట్లు తెలిపారు.

నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా కవిత

సికింద్రాబాద్ సర్కిల్ నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కవితకు పుష్పగుచ్చాన్ని అందజేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, మార్చి 4 ప్రభాతవార్త: సికింద్రాబాద్ సర్కిల్ జిహెచ్ఎంసి ఇంజనీర్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కవిత ను గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శోభన్ రెడ్డిలను తార్నాకలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వారికి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తార్నాక డివిజన్,సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో ఉన్న సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో పాటు, తార్నాక డివిజన్ మరియు సికింద్రాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి కృషి చేయాలని ఈ.ఈ గారికి డిప్యూటీ మేయర్ ఆదేశించారు.కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ సువర్ణ , అసిస్టెంట్ ఇంజనీర్ వేణు పాల్గొన్నారు.

నాచారంలో నిర్మిస్తున్న వంతెన పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

సమస్యను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్,

నాచారం, మార్చి 4 ప్రభాతవార్త: నాచారం భవాని నగర్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం సమీపంలో పెద్ద నాలాపై రూ. 94 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు నాలాకి అడ్డుగా ఉన్న మంచి నీటి పైపు తొలగించాల్సిందిగా జలమండలి వారికి తెలియచేసిన కూడా రావడం లేదని చెప్పడంతో అప్పటికప్పుడు